# నవభూమి

# హైదరాబాద్

14 ఆగస్టు,2025 గురువారం|పేజీలు:8

www.epaper.navabhoomi.in


# బీహార్ బందిపోట్లు బీదర్‌లో బౌల్డ్

- 'ఖజానా'ను దోచింది బీహార్ గ్యాంగే
- ఫేస్ రికగ్నిషన్‌తో పట్టేసిన పోలీసులు
- నెల రోజులుగా రెక్కీ చేసిన దుండగులు
- పాత పల్సర్ బైక్ కొనుక్కున్న దొంగలు
- సైబరాబాద్ స్పెషల్ టీంల పురోగతి




**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 13:** పట్టపగలే తుపాకుల మోత మోగించి బరితెగించిన బందిపోట్లు బీదర్ వద్ద బౌల్డ్ అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఖజానా దోపిడీకి పాల్పడింది బీహార్ గ్యాంగే అని తేలింది. ఛాలెంజ్ గా తీసుకున్న సైబరాబాద్ పోలీసులు టెక్నాలజీని వాడుకొని దొంగలను



వెంబడించారు. బీదర్ బస్టాండ్ వద్ద చాయ్ తాగుతూ సైబరాబాద్ సీసీఎస్ స్పెషల్ టీమ్ పోలీసులకు చిక్కినట్టు తెలిసింది. బైక్ కొనుగోలు చేసిన దొంగ మొబైల్ నెంబర్ ద్వారా లొకేషన్ ట్రేస్ చేస్తూ పోలీసులు పకడ్బందీ వ్యూహంతో పట్టుకున్నట్టు తెలిసింది. ఫేస్ రికగ్నిషన్ పరికరం ద్వారా దొంగలను గుర్తించి అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. మరో దొంగను మరో ప్రత్యేక బృందం పూణేలో పట్టుకున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఖజానా జెవెలరీ చందానగర్ బ్రాంచిలో దోపిడీకి నెల రోజులుగా రెక్కీ నిర్వహించినట్టు తెలిసింది.

రెండు బైకులపై వచ్చిన ఆరుగురు బందిపోటు దొంగలు మంగళవారం ఉదయం 10:35 గంటల సమయంలో ముంబాయి జాతీయ రహదారి 65ను ఆనుకుని ఉన్న ఖజానా జెవెలరీలో చొరబడి ఫైరింగ్ చేసిన విషయం



తెలిసిందే. చందానగర్ నుండి ముంబాయి జాతీయ రహదారిపై అమీన్ పూర్ వైపు వెళ్లి అటు నుండి నర్సాపూర్ మీదుగా బీదర్ వైపు వెళ్లినట్టు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా గుర్తించారు. దొంగలను గాలిస్తూ వెంబడించిన ప్రత్యేక బృందాలు ఎట్టకేలకు బీదర్‌లో బందిపోట్లను బౌల్డ్ చేశారు. బీదర్ బస్టాండ్ వద్ద చాయ్ తాగుతుండగా తెల్లవారుజామున అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. విడిపోయి ఉడాయించిన దుండగుల్లో మరొకడిని మరో ప్రత్యేక బృందం పూణే వద్ద అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది.

**పల్సర్ బైక్ కొని పట్టుబడ్డారు:**

చందానగర్ లోని ఖజానా జెవెలరీలో దోపిడీకి పాల్పడిన గ్యాంగ్ ఇటీవల సెకండ్ హ్యాండ్ పల్సర్ బైక్ కొనుగోలు చేశారు. సీసీటీవీ ఫుటేజ్ ద్వారా బైక్ నెంబరును గుర్తించిన పోలీసులు దాని అడ్రసును సేకరించి అమ్మిన వ్యక్తి వద్దకు వెళ్లి ఆరా తీశారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తి సెల్ ఫోన్ నెంబరును సంపాదించిన పోలీసులు లొకేషన్ ఆధారంగా వెంబడించి పకడ్బందీగా పట్టుకోవడం గమనార్హం. సైబరాబాద్ కమీషనరేట్ లోని ఐదు జోన్లకు సంబంధించిన 10కి పైగా ఎస్‌ఓటి, సిసిఎస్, ఇతర విభాగాల ప్రత్యేక బృందాలు బందిపోటు దొంగల కోసం జల్లెడ



పడుతున్నారు. దొరికిపోయిన దొంగలు ఇచ్చిన సమాచారంతో పరారీలో ఉన్న దుండగులను పట్టుకోవడానికి ముమ్మరంగా గాలిస్తున్నట్లు తెలిసింది. 10 కిలోల వెండి వస్తువులు, ఆభరణాలు చోరీకి గురైనట్టు అసిస్టెంట్ మేనేజర్ నాగుల రామ్ కిరణ్ చందానగర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఇన్స్పెక్టర్ ఎస్.విజయ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మహంతి పర్యవేక్షణలో స్పెషల్ టీమ్ పోలీసులు పరారీలో ఉన్న దొంగల కోసం రాత్రింబవళ్లు జల్లెడ పడుతున్నారు.



# రానున్న మూడు నాలుగు రోజుల్లో భారీ, అతి భారీ వర్షాలు

- నీటిపారుదల శాఖలో అన్ని విభాగాలకు సెలవులు రద్దు
- ప్రాజెక్టులు,అనకట్టలు,కాల్వలతో పాటు చెరువులపై నిఘా పెంచాలి
- విపత్తు సూచనలు కనిపిస్తే అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలి
- క్షేత్రస్థాయిలో పరిస్థితిలపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించండి
- నీటిపారుదల శాఖాధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు
- అప్రమత్తంగా ఉండాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 13 :** ఈ మేరకు బుధవారం ఉదయం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి టెలీకాన్ఫరన్స్ నిర్వహించారు. హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు, ఆర్ఎంవోలు, మెడికల్ ఆఫీసర్లు, డాక్టర్లు, సిబ్బంది ఈ మూడు రోజులు కచ్చితంగా హాస్పిటల్స్‌లోనే ఉండాలన్నారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అందరి సెలవులు రద్దు చేయాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు, గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్టిమేటెడ్ డెలివరీ డేట్ దగ్గరగా ఉన్న గర్భిణులను హాస్పిటల్స్‌లోని బర్త్ వెయిటింగ్ రూమ్స్‌కు తరలించి సేవలందించాలన్నారు. అంబులెన్స్‌లు, 102 వాహనాలు అన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, ఎక్కడ ఎమర్జెన్సీ ఉన్నా తక్షణమే వెళ్లి పేషెంట్‌ను తరలించేలా డ్రైవర్లు, ఈఎంటీలను 24 గంటలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. హాస్పిటళ్లలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, పవర్ కట్ అయిన మరుక్షణమే జనరేటర్స్ ప్రారంభించి రోగులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఎలక్ట్రీషియన్లను 24 గంటలు హాస్పిటల్‌లో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో హాస్పిటల్స్ లోపలికి నీరు చేరకుండా, నిల్వ ఉండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులంతా ఈ మూడు రోజులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

**అధికారులు అప్రమత్తంగా ఉండండి**

రానున్న మూడు నాలుగు రోజుల్లో భారీ,అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ వాతావరణశాఖా హెచ్చరిస్తున్న నేపద్యంలో రాష్ట్ర నీటి పారుదల శాఖాధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖాధికారులను ఆదేశించారు. ప్రాజెక్టులు, అనకట్టలు, కాల్వలతో పాటు చెరువుల భద్రత పై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నిఘా పెంచాలని ఆయన సూచించారు. విపత్తులు సంభవించే సూచనలు కల్పిస్తే అధికార యంత్రాంగాన్ని తక్షణమే అప్రమత్తం చేయాలన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లతో సహా అన్నివిభాగాల అధికారులతో నీటిపారుదల శాఖాధికారులు సమన్వయం చేసుకుంటూ వర్షాలతో ఎటువంటి నష్టాలు కలుగకుండా ముందస్తు బందోబస్తు చర్యలు చేపట్టేందుకు నీటిపారుదల శాఖాధికారులు సన్నద్ధం కావాలని ఆయన చెప్పారు. క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిస్థితిలపై ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటు ఎటువంటి సందర్భం ఎదురైన తక్షణ నివారణ చర్యలు తీసుకునేందుకు వీలుగా సిద్ధం కావాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి రాహుల్ బొజ్జా,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,జాయింట్ సెక్రటరీ కే. శ్రీనివాస్, ఇ. ఎన్.సి అంజద్ హుస్సేన్‌లతో పాటు ఆయా జిల్లాల సి.ఇ లకు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు

**నీటి పారుదల శాఖలో లష్కర్ నుంచి ఉన్నతాధికారుల వరకు అందరూ విధి నిర్వహణలో ఉండాలి**

నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ పాటిల్, ఏన్.సి లు, సీఈ లు, ఈఈలు ఇంజనీరింగ్ అధికారులు నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి. నీటి పారుదల శాఖ మంత్రి. రాష్ట్రంలో భారీ, అతి భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో నీటి పారుదల శాఖ అధికారులు అంత చాలా అప్రమత్తంగా ఉండాలి. నీటి పారుదల శాఖలో లష్కర్ నుంచి ఉన్నతాధికారుల వరకు అందరూ విధి నిర్వహణలో ఉండాలి. ఎవ్వరూ సెలవులలో ఉండకూడదు. కాలువలు, చెరువులు, ప్రాజెక్టులు అన్నింటినీ ఎప్పటికప్పుడు పరిశీలన చేయండి చెరువులు నిండిన వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలి. కాలువలకు, చెరువులకు ఎక్కడైనా గండ్లు పడితే వెంటనే నష్టాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలి. కలెక్టర్‌లతో, నీటి పారుదల ఉన్నతాధికారులతో నిరంతరం సమాచారం అందించాలి. రాష్ట్రంలో ప్రాజెక్టులు, చెరువులు, కాలువల పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంత్రి.

# ఎమ్మెల్సీల రద్దుపై కేటీఆర్ రియాక్షన్.. సుప్రీంకు ధన్యవాదాలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 13 :** ఎమ్మెల్సీలు కోదండరాం, అలీఖాన్‌ల నియామకం రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పు అటు బీజేపీకి, ఇటు కాంగ్రెస్‌కు చెంపపెట్టు అని విమర్శించారు. గతంలో బీజేపీ గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేసి బీఆర్ఎస్ పంపిన ఇద్దరు ఎమ్మెల్సీ ప్రతిపాదనలకు అడ్డుపడ్డారని గుర్తు చేశారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఆ ప్రక్రియ పెండింగ్‌లో ఉండగానే మరో ఇద్దరి పేర్లను సిఫార్సు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ గతంలో నామినేట్ చేసిన బడుగు, బలహీన వర్గాలకు చెందిన దాసోజు శ్రవణ్, సత్యనారాయణల అభ్యర్థిత్వాలకు అడ్డుతగిలిన కాంగ్రెస్, బీజేపీల నిజస్వరూపం మరోసారి బట్ట బయలైందని ఆయన పేర్కొన్నారు

## తెలంగాణలో మరో 3 రోజుల పాటు అతి భారీ వర్షాలు

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బండి రమేష్ విజ్ఞప్తి



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 14 :** రాష్ట్రంలో మరో మూడు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్, జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ బండి రమేష్ సూచించారు. వర్షాల సమయంలో విద్యుత్ స్తంభాలు, కరెంటు తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లను తాకరాదు. రోడ్లపై ప్రయాణిస్తున్నప్పుడు మాన్‌హోల్స్, డ్రైనేజీలను గమనించాలన్నారు. ఉద్ధృతంగా ప్రవహించే చెరువులు, వాగుల వద్దకు వెళ్లరాదని చెప్పారు. పాత గోడలు, పాడైపోయిన ఇళ్లలో నివసించరాదన్నారు. వర్షం పడే సమయంలో చెట్ల కింద నిలబడకూడదని, కూర్చోకూడదు అని ఆయన సూచించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొన్నా, తక్షణ సహాయం కోసం హైడ్రా హెల్ప్‌లైన్ 87124 06899 లేదా బండి అన్న యువసేన నెంబర్ 79897 03545కు సంప్రదించాలని బండి రమేష్ విజ్ఞప్తి చేశారు.

## నిరంతర వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు పి. నాగిరెడ్డి సూచన



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22 :** నిరంతర వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పి. నాగిరెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి సూచనల మేరకు తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వర్షాల కారణంగా నీటి మునిగే ప్రమాదం ఉన్న ప్రదేశాలు, కాలువలు, చెరువులు, వాగులు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అవసరమైతే వెంటనే సంబంధిత ప్రభుత్వ అధికారులకు లేదా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు సమాచారం అందించవచ్చని చెప్పారు. ప్రజల భద్రతే తమ ప్రాధాన్యం అని పేర్కొన్న పి. నాగిరెడ్డి, ఏవైనా అత్యవసర సహా యక చర్యల కోసం పార్టీ తరపున సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## రాబోయే 3-4 రోజులలో భారీ నుండి చాలా భారీ వర్షం కురిసే వాతావరణ శాఖ దృష్ట్యా

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 13 :** నీటిపారుదల విభాగం అధికారులందరూ తమ విధి స్థలంలో మాత్రమే నిలబడాలని అధిక వర్షం కారణంగా ఏదైనా ప్రమాదం / ప్రమాదానికి వ్యతిరేకంగా పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని అభ్యర్థించారు. అన్ని నీటిపారుదల అధికారుల సెలవు రాబోయే 4 రోజులు రద్దు చేయబడుతుంది. అన్ని నీటిపారుదల ప్రాజెక్టులు/ జలాశయాలు/ కాలువలు/ ట్యాంకులు మొదలైన వాటిపై జాగ్రత్తగా చూసుకోవాలిభారీ వర్షాల కారణంగా ఏదైనా ఉల్లంఘన లేదా నష్టం యొక్క మొదటి సంకేతం వద్ద, దయచేసి మీ జిల్లా కలెక్టర్, మీ జిల్లా చీఫ్ ఇంజనీర్ ఇంజనీర్ ఇన్ చీఫ్ (ఇరిగేషన్) కు తెలియజేయండి. అన్ని జిల్లాల్లో అన్ని నీటిపారుదల ప్రాజెక్టులు/ జలాశయాలు/ కాలువలు/ ట్యాంకులు మొదలైన వాటిలో పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ (ఇరిగేషన్) ఇంజనీర్ ఇన్ చీఫ్ (ఇరిగేషన్) అభ్యర్థించారు. రాష్ట్రంలో ఎక్కడైనా నీటిపారుదల విభాగం ఆస్తులు/ నీటి వనరులలో ఏదైనా భయంకరమైన పరిస్థితి అభివృద్ధి చెందుతుంటే రాష్ట్రంలోని ఏ నీటిపారుదల అధికారి అయినా వెంటనే (మొబైల్ నంబర్ 7036836869) వెంటనే నేరుగా తెలియజేయవచ్చు (మొబైల్ నంబర్ 7036836869).



# తెలంగాణలో త్వరలో టూరిస్ట్ పోలీస్

### ■ డిజిపి డాక్టర్ జితేందర్ ఐపిఎస్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 13 :** తెలంగాణ రాష్ట్రంలో టూరిస్టుల భద్రత కోసం త్వరలో టూరిస్ట్ పోలీసులను కేటాయించనట్టు రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ వెల్లడించారు. తెలంగాణ టూరిజం శాఖ మరియు పోలీస్ శాఖ ల మధ్య సమన్వయ సమావేశం బుధవారం నాడు డిజిపి కార్యాలయంలో జరిగింది. టూరిజం శాఖ స్పెషల్ సీఎస్ శ్రీ జయేష్ రంజన్, శాంతి భద్రతల అడిషనల్ డిజిపి శ్రీ మహేష్ ఎం భగవత్ , టూరిజం శాఖ ఎం.డి వి.క్రాంతి, ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎం.డి సిహెచ్ .ప్రియాంక, ఇతర పోలీసు అధికారులు ఈ సమన్వయ సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.... తొలి దశలో టూరిజం శాఖకు అవసరమైన 80 మంది పోలీసు సిబ్బందిని త్వరలో కేటాయిస్తామని తెలియజేశారు. సెప్టెంబర్ 27వ తేదీన జరగనున్న వరల్డ్ టూరిజం డే సందర్భంగా టూరిస్ట్ పోలీసుల వ్యవస్థ సిద్ధం చేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాలైన అనంతగిరి, సోమశిల, రామప్ప, యాదగిరిగుట్ట, పోచంపల్లి, నాగార్జునసాగర్ ,బుద్ధవనం, భద్రాచలం, అమ్రాబాద్ తదితర ప్రాంతాలలో టూరిస్ట్ పోలీసులు పని చేస్తారని అన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి చెందేందుకు పోలీస్ శాఖ పర్యాటక శాఖకు పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. షూటింగ్ పర్మిషన్ల కోసం, ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం పర్యాటక శాఖ విధి విధానాలను రూపొందించాలని డిజిపి సూచించారు. తద్వారా ఆయా కార్యక్రమాలకు భద్రత



కల్పించడం పోలీస్ సిబ్బందికి సులభం అవుతుందని తెలిపారు. ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం సినీ నిర్మతలు ముందుగా తెలియజేస్తే కార్యక్రమాలకు భద్రత కల్పించే సమయం దొరుకుతుందన్నారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ శ్రీ జయేష్ రంజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాలను చేపట్టనునట్లు తెలిపారు. విదేశీ టూరిస్టులతో పాటు పాటు దేశంలో ఉన్న టూరిస్టులు విస్తృతంగా పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తారని వారికి భద్రత కల్పించేందుకు టూరిస్ట్ పోలీసు అవసరం ఉందని తెలిపారు. ఆధ్యాత్మిక, మెడికల్, వినోదాత్మక పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు వచ్చే వారి భద్రత కోసం టూరిస్ట్ పోలీసులను కేటాయించాల్సి ఉందన్నారు. హైదరాబాద్ అడిషనల్ కమిషనర్ శ్రీ విక్రమ్ సింగ్ మాన్, మల్టీ జోన్ బి2 ఐజిపి శ్రీ తఫ్సీర్ ఇక్బాల్, సైబరాబాద్ జాయింట్ కమిషనర్ శ్రీ గజరావు భూపాల్, రాచకొండ డిసిపి శ్రీమతి ఇందిర, ఏఐజి శ్రీ రమణ కుమార్, తదితరులు సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు

# 600 కోట్ల 'గుడ్ల సరఫరా కుంభకోణం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 13 :** బిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం హైదరాబాద్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కార్యాలయం 600 కోట్ల 'గుడ్ల సరఫరా కుంభకోణం' ఆరోపణలను కొట్టి పారేసిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ రాష్ట్రంలోని సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల కోసం గుడ్ల కొనుగోలు వ్యవహారంలో ?600 కోట్ల కుంభకోణం జరిగిందని వస్తున్న ఆరోపణలను తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా నిరాధారమని మంత్రి అట్లూరి లక్ష్మణ్ కొట్టిపారేశారు . "ఈ ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధం, రాజకీయ ప్రేరేపితమైనవి, ప్రభుత్వ ఉత్తర్వుల ఉద్దేశాన్ని తప్పుగా అర్థం చేసుకున్నవే" అని స్పష్టం చేశారు. జూలై 8, 2025న జారీ చేసిన జి.ఓ.ఎం.సి. 17 కింద పెద్ద కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చే విధానం తీసుకొచ్చారని వచ్చిన వార్తలు వాస్తవం కాదని స్పష్టం చేశారు. జి.ఓ.ఎం.సి. 16 మరియు జి.ఓ.ఎం.సి. 17 మధ్య ఉన్న తేడాను ఉద్దేశపూర్వకంగా కలగలిపి ప్రచారం చేస్తున్నారని మంత్రి ఖండించారు

జి.ఓ.ఎం.సి. 17 నేపథ్యం: ఈ ఉత్తర్వు మేరకు రాష్ట్రం లిప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ లిను ఏర్పాటుచేసింది. దీని ప్రధాన లక్ష్యం రాష్ట్రంలోని సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల కోసం ఏకరీతి, పారదర్శకమైన టెండర్ విధానం ద్వారా ఆహార పదార్థాల సరఫరా చేయించడం. సుమారు 6.49 లక్షల మంది విద్యార్థులకు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ మార్గదర్శకాల ప్రకారం నాణ్యమైన, సకాలంలో, నాణ్యమైన బలవర్ధకమైన భోజనం అందించడమే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ప్రధాన లక్ష్యాలు జిల్లావ్యాప్తంగా ఏకరీతి రేటు విధానం అమలు పోషకాహారం, పరిశుభ్రమైన భోజనం, ఫుడ్ పాయిజన్ ఘటనలు నివారణ. మండల మహిళా సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాలకు అవకాశాలు కల్పించడం. జిల్లాలోని బహుళ విద్యాసంస్థలకు ఒకే ఏజెన్సీ టెండర్ వేసే సౌకర్యం కల్పించడం గుడ్ల సరఫరా ఆరోపణలపె జి.ఓ. 17లో పెద్ద కాంట్రాక్టర్లకు ప్రాధాన్యం ఇచ్చే నిబంధన ఏదీ లేదని తెలిపారు . గుడ్లు తప్పనిసరిగా ప్రమాణాలు కలిగిన మధ్య తరహా (45%-%52 గ్రా.) సైజులో ఉండాలని షరతు. ఇది ప్రమాణాల ప్రకారం పెద్ద గుడ్ల (50%-%60 గ్రా.) పరిధిలోనూ సరిపోతుందన్నారు. గత విధానంలోని లోపాలు పరిశీలనలో పాత విధానంలో ఈ లోపాలు బయటపడ్డాయనీ తెలిపారు. కొంతమంది స్థానిక కాంట్రాక్టర్ల ద్వారా నాణ్యతలేని, తక్కువ పరిమాణంలో



సరఫరా. కాంట్రాక్టర్లు%-%ప్రిన్సిపల్స్ కుమ్మక్కు పరిశుభ్రత లేని వంటశాలలు, సిబ్బంది కొరత. లివీటిని అధిగమించేందుకు కొత్త మార్గదర్శకాల ద్వారా పరిష్కారం చూపాలని నిర్ణయించామన్నారులి

1. జిల్లా/మండల స్థాయిలో ఏకరీతి రేటు ద్వారా కూరగాయలు, మాంసం, గుడ్లు తదితర సరఫరా.
2. సమీప మండలాలను ఒకే సరఫరాదారునికి కేటాయించడం ద్వారా ఆలస్యం లేదా డిలే కాకుండా ఉండేలా తగిన చర్యలు.
3. అర్హత కలిగిన వారందరికీ టెండర్‌లో సమాన అవకాశాలు ఉంటాయి.

**ప్రభుత్వ ఉద్దేశం**

"ఇది ఉద్యోగ కల్పన పథకం కాదు. పిల్లల ఆరోగ్య రక్షణే లక్ష్యం. అర్హత ఉన్న ఎవరైనా టెండర్‌లో పాల్గొనవచ్చు. ఈ విధానం పారదర్శకంగా ఉంటుంది" అని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్. స్పష్టం చేశారు. పరిశుభ్రత, పోషకాహార ప్రమాణాల అమలు కోసం ప్రత్యేక తనిఖీ కమిటీని ప్రభుత్వం నియమించింది. "?600 కోట్ల గుడ్ల కుంభకోణం" ఆరోపణలు నిరాధారమని, తప్పుదోవ పట్టించేవని ధ్వజమెత్తారు.. సంక్షేమ విద్యాసంస్థల్లో చదువుతున్న ప్రతి చిన్నారికి సురక్షిత, పోషకాహారం అందించడమే జి.ఓ. 17 లక్ష్యమని స్పష్టం మంత్రి స్పష్టం చేశారు.

## పోగొట్టుకున్న బంగారు గొలుసును బాధితురాలికి అప్పగించిన బాచ్‌పల్లి టైమ్ పోలీసులు

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 13:(నవభూమి ప్రతినిధి)** ప్రగతి నగర్‌కు చెందిన ఇందిరా ప్రియదర్శిని చుండూరు (40) అనే మహిళ, ఇటీవల తన 12 గ్రాముల బంగారు గొలుసును బాజరంగ్ జువెలర్స్ షాపు బయట పోగొట్టుకున్నారు. ఆమె ఫిర్యాదు మేరకు, బాచుపల్లి పోలీస్ స్టేషన్ డీఐ ఎన్. సురేష్ ఆయన క్రైమ్ బృందం తక్షణమే రంగంలోకి దిగారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా పోయిన బంగారు గొలుసు ఆచూకీని గుర్తించారు. అనంతరం, పోలీసులు ఆ గొలుసునుసేకరించి, ఫిర్యాదు దారురాలు అయిన ఇందిరా ప్రియదర్శిని చుండూరు కి అందజేశారు. ఈ సందర్భంగా, పోలీసులు చూపిన వేగవంతమైన స్పందన, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సమస్యను పరిష్కరించిన తీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. డీఐ సురేష్ మరియు ఆయన బృందం సమర్థవంతమైన పనితీరును ప్రదర్శించి, ప్రజల భద్రత పట్ల తమ అంకితభావాన్ని చాటుకున్నారు.

# నూతన వధూవరులకు వద్దిరాజు ఆశీస్సులు







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 13 :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు శంతను–తేజస్వి త్రిపురాంబికలకు ఆశీస్సులు అందజేశారు.ప్రముఖ న్యాయవాది, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమ భరత్ కుమార్ –పద్మ దంపతుల కుమారుడు శంతను పెళ్లి పసుమర్తి అంబికా లక్ష్మీనర్సింహా ప్రసాద్–శోభారాణి దంపతుల కుమార్తె తేజస్వి త్రిపురాంబికతో బుధవారం ఘనంగా జరిగింది.శామీర్ పేట ఏస్ఏన్ఆర్ పుష్ప కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర,మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు,వీ.శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ ఏల్.రమణ,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీ.ప్రకాష్, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తదితర ప్రముఖులతో కలిసి హాజరై అక్షింతలు వేసి, పుష్పగుచ్ఛమిచ్చి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు వెంట సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్,చందు జనార్ధన్, జెన్నాయికోడే జగన్మోహన్ ఉన్నారు

# కె.యాదగిరికి జన్మదిన శుభాకాంక్షలు చెన్నయ్య

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు13 :** సీనియర్ దళిత ఉద్యమ కారులు, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ప్రముఖ అంబేద్కర్ వాది కె. యాదగిరి 77 వ, జన్మదినం సందర్భంగా వారి నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య , రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు , నాయకులు సుధాకర్ తదితరులు

# కీసర సీఐ ఆంజనేయులుకు శుభాకాంక్షలు

## మాజీ కౌన్సిలర్ పంగా హరిబాబు



**కీసర,ఆగస్టు13,(నవభూమి న్యూస్):** కీసర పోలీస్ స్టేషన్ కు నూతన సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా ఆర్వపల్లి ఆంజనేయులు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం కీసర సీఐ ఆంజనేయులుని నాగారం పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ పంగా హరిబాబు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పంగా హరిబాబు మాట్లాడుతూ కీసర పరిధిలోని ప్రజలకు అన్నివేళలా మనోధైర్యాన్ని కల్పిస్తూ భద్రత,భరోసా కల్పించాలని కోరారు.

# గ్రామీణ క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత

## ■ రాష్ట్ర క్రీడా మంత్రి వాకిటి శ్రీహరి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 13 :** తెలంగాణ రాష్ట్ర క్రీడా, యువత సేవల మంత్రి, వకిటి శ్రీహరీ, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడానికి, క్రీడా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం చాలా అవసరం అని పేర్కొన్నారు. ఈ రోజు, అతను వివిధ ప్రదేశాలను సందర్శించాడు - మక్తాల్, అట్మకూర్, నార్వా, ఉట్కూర్, అమరాచింటా వానపార్తి యొక్క మండల్ ప్రధాన కార్యాలయాలు - క్రీడా మైదానాలు మౌలిక సదుపాయాల ఏర్పాటు కోసం సమీక్షించడానికి మరియు ప్రణాళిక చేయడానికి అధికారులతో పాటు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు అభివృద్ధి చెందాలంటే, మండల్ నియోజకవర్గ ప్రధాన కార్యాలయాలు తగినంత క్రీడా మౌలిక సదుపాయాలను కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఈ దృష్టితో, ప్రస్తుతం అలాంటి సౌకర్యాలు లేని మండల్ ప్రధాన కార్యాలయంపై ప్రభుత్వం దృష్టి సారించింది. అన్ని నియోజకవర్గ మండట్ ప్రధాన కార్యాలయంలో క్రమంగా క్రీడా మైదానాలను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాయని ఆయన వివరించారు. కొత్తగా ప్రకటించిన క్రీడా విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసే ప్రయత్నాల్లో భాగంగా, క్రీడా మైదానాల నిర్మాణం మరియు మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టడం ప్రాధాన్యత ఇవ్వబడుతోంది. మక్తల్ నియోజకవర్గం ఒక దశాబ్దం పాటు గణనీయమైన నిర్లక్ష్యాన్ని ఎదుర్కొన్నప్పటికీ, దీనికి చాలా మంది ప్రతిభావంతులైన అథ్లెట్లను కలిగి ఉన్నారని, వాటిని గుర్తించడానికి మరియు ప్రోత్సహించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మంత్రి వకిటి శ్రీహరీ నాయకత్వంలో, గ్రామీణ క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను కొనసాగించడం ప్రశంసనీయం అని పేర్కొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

## ■ ఇండియాస్ 100 మోస్ట్ ఇన్ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ - 2025' జాబితాలో చోటు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 13 :** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ తాజాగా ప్రకటించిన 'ఇండియాస్ 100 మోస్ట్ ఇన్ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ %-% 2025' జాబితాలో ఆయనకు చోటు లభించింది. తమ సమర్థవంతమైన నాయకత్వం, నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహమిస్తూ భారత్ ను ఏఐ రంగంలో అగ్రగామిగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్న వ్యక్తులకు ఇందులో చోటు కల్పించారు. విధాన రూపకర్తల విభాగంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, పీయూష్ గోయల్, కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఇండియా ఏఐ మిషన్ సలహాదారు ఆకృత్ వైష్, ఇండియా ఏఐ మిషన్ సీఈవో, ఎన్ఐసీ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్, ఎన్ పీసీఐ సీఈవో దిలీప్ అస్బే, నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్, నాస్కామ్ మాజీ అధ్యక్షులు దేబజాని ఘోష్ తదితర ప్రముఖులను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు.

**ఏఐ రంగంలో రోల్ మోడల్‌గా తెలంగాణ**

మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ఏఐ రంగంలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ మారిందని, అందుకే ఆయనను ఈ జాబితాలో చేర్చినట్లు అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ నిర్వాహకులు ప్రకటించారు. 'బాధ్యతాయుతమైన ఏఐ అమలు కోసం సమగ్ర ఏఐ ఆధారిత తెలంగాణ స్ట్రాటజీ అండ్ రోడ్ మ్యాప్ ను రూపొందించడంలో కీలకంగా వ్యవహరించారు. గుడ్ గవర్నెన్స్, నూతన ఆవిష్కరణలు, సురక్షితమైన డేటా షేరింగ్‌ను ప్రోత్సహించేలా దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్ ను ప్రారంభించేందుకు చొరవ చూపారు' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును కొనియాడారు. 'గ్లోబల్ ఏఐ సమ్మిట్ నిర్వహణలోనూ మంత్రి శ్రీధర్ బాబు కీలకంగా వ్యవహరించారు. తెలంగాణలో ఏఐ ఎకో సిస్టమ్ ను మరింత బలోపేతం చేసేలా 2025%-%26లో 100 గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లను ప్రారంభించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. ఆర్ అండ్ డీ, నూతన ఆవిష్కరణలు, అత్యంత నైపుణ్యమున్న మానవ వనరులను తయారు చేయాలనే సంకల్పంతో ఏర్పాటు కానున్న ఏఐ యూనివర్సిటీ విషయంలోనూ కీలకంగా వ్యవహరిస్తున్నారు' అని ప్రశంసించారు. ఏఐ రంగంలో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమయ్యేలా మంత్రి శ్రీధర్ బాబుకు దక్కిన ఈ గుర్తింపు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

**సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సహంతోనే ఈ గుర్తింపు బీ మంత్రి శ్రీధర్ బాబు**

ఇది నా ఒక్కడికి లభించిన గుర్తింపు కాదు. యావత్తు తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవం. సమ్మిళిత వృద్ధి, మెరుగైన జీవితాలను అందించేందుకు ఏఐని వినియోగించాలన్న మా ప్రభుత్వ సుదూర దృష్టికి ఈ గుర్తింపు నిదర్శనం. సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సాహంతోనే నాకు ఈ జాబితాలో చోటు దక్కింది. ఆయన నాయకత్వంలో తెలంగాణను ఏఐ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్ గా తీర్చిదిద్దేలా పకడ్బందీ కార్యాచరణతో ముందుకెళ్తున్నాం. నూతన ఆవిష్కరణలకు సమానత్వాన్ని జోడించి, సాంకేతిక పురోగతి ఫలితాలు రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందేలా కృషి చేస్తున్నాం

# జేఎన్‌టీయూ హెచ్ ఇంజనీరింగ్ సైన్స్, టెక్నాలజీ కళాశాలలో ఆగస్టు 28న ఒరియెంటేషన్ ప్రోగ్రామ్

## ■ ముఖ్య అతిథిగా జేఎన్‌టీయూ హెచ్ వైస్ చాన్సలర్ టీ. కిషన్‌కుమార్ రెడ్డి

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 13:** జేఎన్‌టీయూ హెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, హైదరాబాద్ లో కొత్తగా చేరిన విద్యార్థుల కోసం ఒరియెంటేషన్ ప్రోగ్రామ్ 2025 ఈ నెల 18 న (ఆగస్టు) నిర్వహించనున్నారు. ఉదయం 9.30 గంటలకు అన్ని విభాగాల టీజర్స్‌తో కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. దీప ప్రజ్వలన అనంతరం సిఆర్ సి చైర్పర్సన్ ప్రొఫెసర్ వి. పార్వతి స్వాగత ప్రసంగం చేయనున్నారు. ముఖ్య అతిథిగా హాజరయ్యే జేఎన్‌టీయూ హెచ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టీ. కిషన్‌కుమార్ రెడ్డి విద్యార్థులకు మార్గదర్శనం చేయనున్నారు. జేఎన్‌టీయూ హెచ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు, రెక్టర్ ప్రొఫెసర్ కె. విజయ్‌కుమార్ రెడ్డి లు తమ సందేశాలు అందించనున్నారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. వెంకట నరసింహారెడ్డి అధ్యక్ష ప్రసంగం చేయనున్నారు. అకడమిక్ నిబంధనలపై ఉప ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ. రఘురాం వివరణ ఇవ్వనున్నారు. అనంతరం విద్యార్థులు స్వాగత నృత్యం ప్రదర్శించనున్నారు. సీనియర్ విద్యార్థులు అతిథులను ఆహ్వానించనున్నారు. . విద్యార్థి క్లబ్‌లపై క్లబ్‌ల సమన్వయకర్త వివరించనున్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు తమ తమ విభాగాలను సందర్శించనున్నారు.

# ఎంపీ వద్దిరాజు తోడల్లుడు బాబూరావుకు ఘన నివాళులు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 13 :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన పెద్దన్న వద్దిరాజు కిషన్ తదితర కుటుంబ సభ్యులతో కలిసి తోడల్లుడు(సడ్డకుడు)బూర ముత్తిలింగం (బాబూరావు)కు ఘనంగా నివాళులర్పించారు. బాబూరావు ఈనెల 2వతేదీన (శనివారం తెల్లవారుజామున) స్వర్గస్తులు కాగా,ఆయన దశదిన కర్మకాండ బుధవారం హైదరాబాద్ మన్సూరాబాద్ భవానీనగర్ కమ్యూనిటీ హాలులో జరిగింది.ఈ కార్యానికి ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ,పెద్దన్న-వదినె వద్దిరాజు కిషన్ -శశిరేఖ, తమ్ముడు వద్దిరాజు మోహన్, చెల్లెలు శీలం లక్ష్మీ,మరదలు ఉమా మహేశ్వరి, కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని తదితర కుటుంబ సభ్యులు హాజరై స్వర్గీయ బాబూరావు చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు. బాబూరావు సతీమణి రాజ్యలక్ష్మీ, కుమారుడు సతీష్ -జోస్న,కూతుళ్లు-అల్లుళు తన్విత-నర్సింహారావు,శ్రావణి-సంపత్,లను పరామర్శించి,ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్ధించారు. అలాగే, మరికల్ పోత సుధీర్ కుమార్, చందు జనార్ధన్,ఊసా రఘు, బోరిగం విజయ్, జెన్నాయికోడే జగన్మోహన్ దివంగత బాబూరావు చిత్రపటానికి పూలుజల్లి నివాళులర్పించారు

# జనజీవనానికి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలి

- రెవెన్యూ యంత్రాంగానికి ఆదేశాలు
- భారీ వర్షాలపై ఆయా కలెక్టర్లతో మాట్లాడిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 13 :** భారీ వర్షాల వలన జనజీవనానికి ఆటంకం లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు మరో నాలుగు రోజుల పాటు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనలకు అనుగుణంగా భారీ వర్షాల వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముంపు ప్రాంతాల్లో ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా విపత్తుల నిర్వహణా శాఖ ఆయా జిల్లాల్లో ఇరిగేషన్, విద్యుత్, పంచాయితీరాజ్, రహదారులు, పోలీస్ విభాగాలతో కలిసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్‌లు నిరంతరం పనిచేసేలా చూడాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితి గురించి ఆరా తీశారు. భారీ వర్షాలు కురుస్తున్న హనుమకొండ, వరంగల్ , జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి తదితర జిల్లాలపై ఎక్కువ దృష్టి సారించాలన్నారు. ప్రజలతో నేరుగా సంబంధం ఉండే రెవెన్యూ విభాగం నిరంతరం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రజాజీవనానికి ముఖ్యంగా రాకపోకలకు ఆటంకం లేకుండా చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# 72 గంటలు అప్రమత్తంగా ఉండండి

- అధికారులకు సూచించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో 72 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి సూచించారు.జీహెచ్ఎంసీ, హైడ్రా,విద్యుత్, రెవెన్యూ,ఇతర అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించిన విధంగానే వివిధ విభాగాల అధికారులతో బుధవారం కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి వార్డు కార్యాలయంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు.విభాగాల వారీగా అధికారులు, సిబ్బంది వర్షాల నేపథ్యంలో ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలు గురించి చర్చించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు తలెత్తితే వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు కూడా సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు.ఈకార్యక్రమంలో ఈఈ హరిలాల్ నాయక్,శానిటైజర్ డిఈ చందన, వాటర్ వర్క్స్ మేనేజర్, సత్యనారాయణ,ఏఈ రాజ్ కుమార్,హైడ్రా మార్షల్ వీరేందర్,ఎంటమాలజీ సూపర్వైజర్ మహేందర్,అజయ్,ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు,బాకారం లక్ష్మణ్,ఈగ ఆంజనేయులు ముదిరాజ్,బజారు జగన్నాథ గౌడ్,లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి,భాస్కర్ రెడ్డి, సుంకు,శేఖర్ రెడ్డి,కుసంగుల సతీష్ ముదిరాజ్,విజయ్ కుమార్ పాల్గొన్నారు

# రేణుక చౌదరి మధిర క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 13 :** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని (చెక్కులు) పంపిణి చేసిన కాంగ్రెస్ నాయకులు జవ్వాజి ఆనందరావు, మిత్ర బృందం.ప్రజా ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆసరాగా నిలుస్తోందని జవ్వాజి ఆనందరావు అన్నారు.రేణుక చౌదరి మధిర క్యాంప్ కార్యాలయంలో రూ. 87,500 విలువైన 2 చెక్కులనులి లబ్ధిదారులకు అందజేసినారు 1) కోమటి శ్రీనివాసరావు-రూ 60,000/-

2) పార్శపు రాణి -రూ 27,500/-

ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి,మాజీ కేంద్ర మంత్రివర్యులు రేణుకా చౌదరికి,వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావుకి, కృతజ్ఞతలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు, మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకట రవి,మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం, జల్లేపల్లి ప్రసాద్, భాద సత్యనారాయణ రెడ్డి,తదితరులు, పాల్గొన్నారు

# మాదక ద్రవ్యాల నిరోధకంపై సచివాలయం ఉద్యోగులచే ప్రతిజ్ఞ





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 13 :** మాదక ద్రవ్యాలనిరోధకంపై సచివాలయ ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించిన సచివాలయ జి ఏ డి శాఖ అదనపు కార్యదర్శి శ్రీమతి వి. నిర్మల. సచివాలయంలో జరిగిన ఈ ప్రతిజ్ఞ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# మాదక ద్రవ్యాలను తిరస్కరించాలని ప్రతిజ్ఞ





**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 13:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయంలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించబడింది. ఇందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ , తహశీల్దార్ , ట్రాఫిక్ సీఐ, హైడ్రా అధికారులు, మున్సిపల్ అధికారులు మాదక ద్రవ్యాలవినియోగాన్నితిరస్కరించాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం ద్వారా మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన పెంపొందించి, సమాజం నుంచి వాటిని పూర్తిగా తొలగించేందుకు సంకల్పబద్ధంగా ముందడుగు వేయాలని అధికారులందరూ ఏకగుణం పట్టారు

# హెల్త్ క్యాంపుని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** ప్రజలందరూ హెల్త్ క్యాంపునీ సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు,చర్లపల్లి డివిజన్ పరిధిలోని సిఐఏ హోల్ పెస్ 2లో జరిగిన మల్టీ స్పెషాలిటీ మెగా హెల్త్ క్యాంపునీ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు.హెల్త్ క్యాంపునీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, చైర్మెన్ గోవింద్ రెడ్డి,హరీష్ రెడ్డి,జినియ హాస్పిటల్ యాజమాన్యం బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ సీఐ భాస్కర్‌కు అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ పోలీస్ స్టేషన్ నూతన సిఐగా (ఎస్‌హెచ్‌ఓ)గా పదవి బాధ్యతలు స్వీకరించిన కే, భాస్కర్ ను బుధవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆయనను కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సిఐ భాస్కర్ ను సన్మానించిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం రవికుమార్, బిపిన్ దేవేంద్ర చౌదరి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని సూచించారు.

# ప్రతి ఒక్కరు డ్రగ్ బారిన పడకుండా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 13:(నవభూమి ప్రతినిధి)** ఈరోజు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా కొంపల్లి మున్సిపల్ కమిషనర్ ఎన్ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మెప్మా సభ్యులతో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ తమతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తామని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామి అవుతారని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా సభ్యులతో పాటు మేనేజర్ శ్రీనివాస్ గౌడ్ , ఆర్ఐ రాజ్, శానిటరీ ఇన్స్పెక్టర్ బి జానీ ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు





# బాల్యంలో అందించే టీకాలు ముందస్తు రక్షణకు పునాది


**ఖైరతాబాద్ ఆగస్టు 13( నవభూమి ప్రతినిధి)–** టీకా ద్వారా నివారించగల వ్యాధుల నుండి పిల్లలను రక్షించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాల నడుమ, పాఠశాల ప్రవేశ వయస్సులో పిల్లలకు డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు మరియు పోలియోకు వ్యతిరేకంగా బూస్టర్ డోస్‌ను సకాలంలో అందించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. బాల్యంలో అందించే టీకాలు ముందస్తు రక్షణకు పునాది వేసినప్పటికీ, ఆ రోగనిరోధక శక్తి కాలక్రమేణా బలహీనపడుతుంది. అందుకే పిల్లలకు నాలుగు మరియు ఆరు సంవత్సరాల మధ్య ఆ రక్షణ ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ఇండియన్ నేషనల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ ( ఎన్ ఐ పి ) 6, 10 మరియు 14 వారాలలో డీటీపీ టీకాలు, 16 నుండి 24 నెలలకు బూస్టర్‌తో కూడిన టీకాలు వేయాలని వివరిస్తుంది. పోలియో టీకాలు కూడా 6 మరియు 14 వారాలలో పాక్షిక మోతాదులలో ఇవ్వబడతాయి. అయితే, నాలుగు సంవత్సరాల వయస్సులో యాంటీబాడీ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి, ముఖ్యంగా పిల్లలు పాఠశాల పరిసరాలలో ఎక్కువ మంది పిల్లలను కలవటం ప్రారంభించినప్పుడు ఈ సమస్య మరింత ఎక్కువ అవుతుంది. హైదరాబాద్ లోని హెూప్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో ఎం డి పీడియాట్రిక్స్ డాక్టర్ పి మదన్ మోహన్ మాట్లాడుతూలి "పిల్లల ఆరోగ్యాన్ని ప్రణాళిక చేయడం అనేది మొదటి కొన్ని సంవత్సరాలకు మించి ఉంటుంది. 4 నుండి 6 సంవత్సరాల వయసులో బూస్టర్ అనేది పాఠశాల విద్య ప్రారంభ దశలో చేయటం ద్వారా శాశ్వత రక్షణను అందించే ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. పోషకాహారం, అభ్యాసం మరియు భావోద్వేగ సంసిద్ధతతో పాటు తమ చెక్‌లిస్ట్‌లో తల్లిదండ్రులు చేర్చవలసిన కీలక అంశం ఇది" అని అన్నారు. డాక్టర్ పి మదన్ మోహన్ రావు మరింతగా మాట్లాడుతూ , "పాఠశాల ప్రవేశ




వయస్సులో బూస్టర్మోతాదులు అందించబడినప్పుడు, మనం మరింత బలమైన, మరింత స్థిరమైన ప్రజారోగ్య వ్యవస్థను సృష్టించగలం. ఇది వ్యాధుల వ్యాప్తిని , చికిత్స భారాన్ని తగ్గిస్తుంది. భారతదేశం చాలా కష్టపడి నిర్మించిన నివారణ సంస్కృతిని బలోపేతం చేస్తుంది" అని అన్నారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ఆధునిక కాంబినేషన్ వ్యాక్సిన్ల వాడకాన్ని సిఫార్సు చేస్తుంది, ఇవి ఒకే మోతాదుతో బహుళ ఇన్ఫెక్షన్ల నుండి రక్షణను అందిస్తాయి. ఇవి ముఖ్యంగా పాఠశాల సంవత్సరాల్లో ప్రయోజనకరంగా ఉంటాయి. ఎక్కువ మందిటీకాలప్రాముఖ్యతగురించితెలుసుకుంటున్నందున, అనేక పాఠశాలలు నవీకరించబడిన ఆరోగ్య, టీకా రికార్డులను అడగడం ద్వారా సహాయం చేస్తున్నాయి. టీకాలు వేయడం అనేది ఒకసారి మాత్రమే జరిగే పని కాదు, ఆరోగ్యంగా ఉండటానికి మనం దానిని అనుసరించాల్సిన అవసరం ఉంది. పాఠశాల ప్రారంభించే ముందు మీ బిడ్డ పూర్తిగా రక్షించబడ్డారని నిర్ధారించుకోండి. వారిని సురక్షితంగా ఉంచడానికి మరియు అందరికీ ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడానికి ఇది ఉత్తమ మార్గాలలో ఒకటి

# తప్పుడు పత్రాలతో డబుల్ బెడ్ రూమ్ పొందిన వెంకటరావుపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి: ఆకుల సతీష్







**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 13:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి నందు డబల్ బెడ్ రూమ్లో నందు నాలుగోవ డివిజన్ అధ్యక్షులుగా ఉన్న ఎస్. అనే వ్యక్తి వాట్సాప్ గ్రూపులో హిందువులు 20 శాతమే మాత్రమే అని మైనార్టీలో 80 శాతం ఉన్న మీ అంత చూస్తాం, ఆగస్టు 15కి జండా వందనం ఎట్లా చేస్తారు చూస్తామని బెదిరించి, హిందువులని దూషించడమే కాకుండా జాతీయ జెండాను అవమానించిన ఇతనిపై బాచుపల్లి పోలీసులు కేసునమోదు805/2025 చేయడం జరిగింది. బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్%ష్ట్ర.అశీ%:04-09-04 నందు హిందూ దళిత సామాజిక వర్గం కింద %వా.అశీ%:179డబల్ బెడ్ రూమ్ తన భార్య పేరు మీద 2023 పొందిన వెంకట్రావు మతం మార్చుకోవడం కాకుండా, హిందువులను దూషించిన శీలం వెంకటరావు కుల ధ్రువీకరణ సర్టిఫికెట్పై విచారణ జరిపి రద్దు చేయడమే



కాకుండా, డబుల్ బెడ్ రూమ్ కూడా తప్పుడు పత్రాలతో పొందడాన్ని పూర్తిస్థాయిలో విచారణ జరిపి రద్దుచేసి, నిజమైన హిందూ దళిత సామాజిక వర్గానికి చెందిన మహిళకు కేటాయించాలని ఎమ్మార్వో కార్యాలయంలో సీనియర్ సెక్షన్ ఆఫీసర్ కు ఫిర్యాదు చేయడం ఈ విధంగా హిందువుల సనాతన ధర్మం పైన ఇష్టారాజ్యంగా మాట్లాడితే వదిలే ప్రసక్తి లేదని ఆకుల సతీష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, అమలేశ్వరి, అరుణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# వర్షాల కురుస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 13:(నవభూమి ప్రతినిధి)** రానున్న 72 గంటల్లో మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా పరిధిలో బారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో, నేడు నిజాంపేట్ మున్సిపల్కార్యాలయంలో వర్షాకాలఅత్యవసరబృందసమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్ అన్ని శాఖల మధ్య సమన్వయం కల్పించుకుని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా. ప్రాణనష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి ప్రజలకు అత్యవసర సమయంలో సహాయపడేందుకు అన్ని



విభాగాలు అందుబాటులో ఉండాలిఅధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలితక్షణ స్పందన కోసం నిఘా ఏర్పాట్లు వేగవంతం చేయాలి. ఈ సమావేశంలో ట్రాఫిక్ సీఐ, హైడ్రా అధికారులు, టిజిఎస్ పిడిసిఎల్ అధికారులు మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు. ప్రజలు అవసరమైతే మునిసిపల్ సహాయ కేంద్రాలను సంప్రదించవచ్చు. అత్యవసర సమయంలో మునిసిపల్ కాల్ సెంటర్ నంబరు 040-29569700, 18005997873 ద్వారా సహాయం పొందవచ్చు

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన సుగుణమ్మ

### సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం:ఎమ్మెల్యే బండారి,కార్పోరేటర్ బన్నాల



**ఉప్పల్ -నవభూమి:** అనారోగ్యంతో హాస్పిటల్లో అడ్మిట్ అయిన చిల్కానగర్ డివిజన్లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో అపార్ట్మెంట్లో వాచ్మెన్ గా నివాసం ఉంటున్న సుగుణమ్మకు చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో హాస్పిటల్ కి ఆయన ఖర్చులను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన చెక్కుని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సుగుణమ్మ ఇంటికి వెళ్లి వారి యోగ క్షేమాలు తెలుసుకొని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగింది. అనంతరం సుగుణమ్మకి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తనను సంప్రదించాలని వారికి ధైర్యం చెబుతూ ఆ భయం ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ముద్దం శ్రీనివాస్ యాదవ్, శ్యామ్,బాలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక ఇంటిపై జాతీయ పతాకం ఎగరవేద్దాం: ఎంపీ ఈటల రాజేందర్

### ఆపరేషన్ సింధూర్ విజయానికి చిహ్నం






**మేడ్చల్ - ఆగస్టు 14:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం ఘట్కేసర్ రూరల్ మండల్లో బిజెపి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కొరేముల నుంచి నారపల్లి తిరంగా ర్యాలీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్యది నోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆపరేషన్ సింధూర్ విజయానికి చిహ్నంగా మన దేశ సైనికుల పరాక్రమంపై గర్వంతో ప్రతి ఒక్కరు మన ఇండ్లపై జాతీయ పతాకాన్ని ఎగరేద్దాం మన దేశభక్తిని చాటి చెప్పే విధంగా ముందుకు వెళ్దామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల్ మున్సిపల్ అధ్యక్షులు రాజు గౌడ్ మహేష్ గిరి సురేష్ నాయక్ మహిపాల్ రెడ్డి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు స్థానిక నాయకులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాలతో ప్రాణనష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోండి

**గార్ల, నవభూమి, ఆగస్టు 13:** తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలతో ఎటువంటి ప్రాణనష్టం జరుగకుండా సంబంధిత శాఖాధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాధ్ కేకన్ అధికారులకు సూచించారు.

## పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే కార్మికులకు చెల్లించాలి

- నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- మున్సిపల్ కార్మికులకు రూ.26000ల కనీస వేతనం ఇవ్వాలి
- పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే కార్మికులకు చెల్లించాలి
- మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని వెంటనే పరిష్కరించాలి
- సిఐటియు బాచుపల్లి మండల కమిటీ డిమాండ్



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 13:(నవభూమి ప్రతినిధి)** సిఐటియు సీనియర్ నాయకులు వెంకట్ రాజ్యం, సిఐటియు నాయకులు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. మెయిన్ రోడ్ల పైన అక్కడక్కడ చీకటిగా ఉంటుంది. తెల్లారుజామున కార్మికులు రోడ్లు శుభ్రం చేయడం కోసం వెళ్ళినప్పుడు కొన్నిచోట్ల కరెంటు బల్బులేలేకపోవడం దుర్మార్గమన్నారు.. కార్మికులు రోడ్డు శుభ్రత చేస్తున్నప్పుడు ఏదైనా వెహికల్స్ వస్తుంటే కూడా కనబడట్లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన మా సమస్యలు మాత్రం పట్టించుకోవట్లేదని అన్నారు.. మున్సిపల్ కార్మికులకు ఇచ్చే సబ్బులు కొబ్బరి నూనెలు ఎక్స్పరి డేట్ అయిపోయినాయి ఇచ్చారని కార్మికులు అన్నారు. గతంలో ఇచ్చే సబ్బు, కొబ్బరి నూనె సైజు కూడా తగ్గించి ఇచ్చారన్నారు, ఎక్స్పరి డేట్ అయిపోయిన సరుకులు ఇవ్వడం అధికారుల నిర్లక్ష్యమని సిఐటియు భావిస్తుంది, మున్సిపల్ కార్మికులు వేసుకునే యూనిఫామ్ కూడా క్వాలిటీ గా ఇవ్వడం లేదని కార్మికులు అన్నారు, యూనిఫామ్ మున్సిపల్ కార్మికులకు సరిపడా ఇవ్వట్లేదు అందరికీ సరిపోయే విధంగా యూనిఫామ్స్ ఇవ్వాలని కోరారు. మున్సిపల్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సిఐటియు బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులను కలవడం జరిగింది. మున్సిపల్ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని కోరారు...ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు వెంకట్ రాజ్యం, సిఐటియు నాయకులు రాథోడ్ సంతోష్ పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చెయ్యండి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 13:(, నవభూమి ప్రతినిధి-** ఆగష్టు 20 నుండి 22వరకు కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలోనిర్వహిస్తున్నామని మహాసభల విజయవంతం కోసం అందరు సహకరిచాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబాశివరావు అన్నారు.

ఈ మహాసభల విజయవంతం కోసం నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పర్యటనలో భాగంగా కాంగ్రెస్ ఇంచార్జి కొలాన్ హనుమంత్ రెడ్డి ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ తెలంగాణా రాష్ట్ర 4వ మహాసభలకు రాష్ట్రం లోని 33జిల్లాల నుండి ఎంపిక చెయ్యబడిన 1000మంది ప్రతినిధులు పాల్గొంటారని,3 రోజుల పాటు జరిగే చర్చల్లో పాల్గొని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజల సమస్యలు భవిష్యత్తులో పార్టీ ఉద్యమ నిర్మాణం కోసం తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ ఎదుగుదల కోసం సూచనలు సలహాలు ఇచ్చి రాబోవు 3సంవత్సరాల కోసం దిశా నిర్దేశం చేస్తారని అన్నారు. ఈ మహాసభలకు అనేక పోరాటాలను నిర్వహించి జైలు జీవితాలనుఅనుభవించినఉద్యమకారులు,మేధావులు,యువకులు,విద్యార్థులు,కార్మికులు సంఘాల నాయకులు పాల్గొంటారని అన్నారు. కొలను హనుమంత్ రెడ్డి కూనంనేని ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసఫ్,రాష్ట్ర నాయకులు ఏసురత్నం,సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,మండల కార్యదర్శులు స్వామి,శ్రీనివాస్, నాయకులు యాదయ్య, దస్తగిరి,సుంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## భూధార్ నెంబర్ల కేటాయింపునకు ప్రణాళికలు రూపొందించాలి

- మ్యుటేషన్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి
- వినియోగదారులకు సౌకర్యవంతంగా ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం
- రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగష్టు 13 :** రాష్ట్రవ్యాప్తంగా భూములకు భూధార్ నెంబర్ల కేటాయింపునకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వారసత్వ, ఇతర మ్యుటేషన్లకు సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సీఎం సూచించారు. లైసెన్డ్ సర్వేయర్లు సర్వే చేసిన అనంతరం రెగ్యులర్ సర్వేయర్లు వాటిని స్క్రూటినీ చేసేలా చూడాలని ఆదేశించారు. కోర్ అర్బన్ ఏరియాలో నూతనంగా నిర్మించనున్న 10 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నమూనాలను సీఎం పరిశీలించారు. ప్రతి కార్యాలయంలో పార్కింగ్, క్యాంటీన్, ఇతర మౌలిక వసతులు ఉండాలని కార్యాయాలూ పూర్తిగా ప్రజలకు స్నేహపూర్వక వాతావరణంలో సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని సీఎం సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈనెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి వారికి సూచించారు. హైదరాబాద్ నగరంలోని హౌసింగ్ బోర్డుతో జాయింట్ వెంచర్గా ఉన్న ప్రాజెక్టుల్లోని సమస్యలను త్వరగా పరిష్కరించాలని సీఎం అధికారులకు సూచించారు. సమీక్షలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం ముఖ్య కార్యదర్శులు వి.శేషాద్రి, కె.ఎస్.శ్రీనివాసరాజు, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, సీసీఎల్ఏ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్ కుమార్, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# 19న సీనియర్ రిలేషన్షిప్ మేనేజర్ పోస్టులకు జాబ్-మేళా

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 13 :** 40 సీనియర్ రిలేషన్షిప్ మేనేజర్ పోస్టుల భర్తీ, ఉస్మానియా యూనివర్సిటీలోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో మిత్రా ఏరిన ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నెల 19 న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించ నున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా లినిర్వహించను న్నారు మిత్రా ఏరిన ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లోని సీనియర్ రిలేషన్షిప్ మేనేజర్,40 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారులి డిగ్రీ చేసిన యువతి యువకులకు18 నుండి 30 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయి మెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ చీఫ్ఒక ప్రకటనలో తెలియజేసింది. రూ.15,000 నుండి రూ.20,000 వేలవరకు వేతనం ఉండే ఈ సీనియర్ రిలేషన్షిప్ మేనేజర్ ఉద్యోగాలకు మరిన్ని వివరాలకు . శ్రీ .శిరీష, హెచ్‌ఆర్ ఫోన్ నెంబర్ 7799884909) ను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్‌తో ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో,వద్ద నేరుగా ఆగస్టు 19,2025న హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు

# జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ హై కమాండ్ ఆదేశిస్తే ఎన్నికల్లో పోటీ చేస్తా: వేణుగోపాల స్వామి




**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 13 :** బుధవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో తనకు తెలియకుండా పార్టీ అభిమానులు తన ఫ్లెక్సీలు పెట్టారని ఈ విషయం తనకు తెలియదని విలేకరుల ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు 2024 లో సికింద్రబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధం అయ్యానని తెలిపారు అనివారా కారణాలవల్ల నాగేంద్ర టికెట్ కేటాయించిందని తనకు ఐటిరంగం మీద మంచి పట్టు ఉందని ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి అంతగా ఆసక్తి చూపించడం లేదని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ నుంచి పదిమంది అభ్యర్థులు పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేస్తానని ఆయన చెప్పారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మనోభావం దెబ్బతినవద్దని ఉద్దేశంతో ఈ ప్రెస్ మీట్ పెట్టి ఎన్నికల్లో పోటీ చేయడం లేదని చెప్పడం జరుగుతుందని ఆయన తెలిపారు

# నెక్లెస్ రోడ్‌లో కాంగ్రెస్ క్యాండిల్ ర్యాలీకి హాజరవ్వాలని బండి రమేష్ పిలుపు

## నేటి సాయంత్రం 5 గంటలకు ప్రారంభం

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 13:** ఓటు దోపిడీకి నిరసనగా పీసీసీ పిలుపు మేరకు ఆగస్టు 14వ తేదీ గురువారం సాయంత్రం 5 గంటలకు నెక్లెస్ రోడ్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ క్యాండిల్ ర్యాలీ నిర్వహించనున్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి శ్రీ హేమదుర్గ భవన్ కార్యాలయం వద్ద నుంచి భారీ ర్యాలీగా తరలి వెళ్లనున్నట్లు పీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ, టెంపుల్ కమిటీ సభ్యులు, బ్లాక్, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మైనారిటీ, ఎస్సీ సెల్, బీసీ సెల్, సేవ్‌దళ్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరుకావాలని బండి పిలుపునిచ్చారు

# జేఎన్టీయూహెచ్ బీ.ఫార్మసీ ఫలితాల విడుదల

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 13 :** జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్) నాలుగో సంవత్సరం రెండో సెమిస్టర్ బీ.ఫార్మసీ (రెగ్యులర్/సప్లిమెంటరీ) జూలై 2025 పరీక్షల ఫలితాలను బుధవారం విడుదల చేసింది. మొత్తం 5,573 మంది విద్యార్థులు రిజిస్టర్ కాగా, 5,433 మంది పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 4,215 మంది అన్ని విషయాల్లో ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణ శాతం 77.58గా నమోదైంది. అర్హత సాధించిన విద్యార్థుల మార్కుల మెమోలు, సీఎంఎం లు, పీసీ లు ఆగస్టు 14 నుంచి సంబంధిత కాలేజీల ద్వారా అందజేయనున్నట్లు పరీక్షల విభాగం డైరెక్టర్ తెలిపారు.

# గౌరవ డాక్టర్ రేట్ అవార్డు వచ్చిన మద్ది నారాయణ రెడ్డిని సత్కరించిన కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 13:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ వార్డు అధ్యక్షులు మద్ది నారాయణరెడ్డికి గౌరవ డాక్టరేట్ అవార్డు రావడంతో సత్కరించిన సందర్భంగా ఈరోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్శ్రీనివాస్రెడ్డినిమర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం కె ఎస్ ఆర్ గారు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరబాబు, అంబారెడ్డి, మధుసూదన్ రెడ్డి, విజయ్ కుమార్, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే రోజులో పిల్లలను గొప్ప పౌరులుగా తీర్చిదిద్దాలి





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 13:(నవభూమి ప్రతినిధి)** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఈరోజు కొంపల్లిలో మండల అధ్యక్షులు సతీష్ సాగర్ జాయింట్ కన్వీనర్ , శివాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ గర్ తిరంగా ర్యాలీలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొనడం జరిగింది. రాబోయే కాలంలో మన పిల్లలు కమిట్మెంట్ తో, కన్విక్షన్ తో ఈ దేశ ఎదుగుదలలో భాగం పంచుకునీ గొప్ప పౌరులుగా తీర్చిదిద్దాలని నరేంద్ర మోడీ హర్ గర్ తిరంగా అనే కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలన్నారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి , ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దివాకర్ మేడ్చల్ రూరల్ జిల్లా మాజీ అధ్యక్షులు విక్రం రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి , కార్పొరేటర్ శేషగిరి , జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి జెకె శేఖర్ యాదవ్ సరిత , బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మార్చ్ ఫర్ ది నేషన్ తిరంగా ర్యాలీని విజయవంతం చేయండి

## కూకట్‌పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షులు





**కూకట్ పల్లి నవభూమి ప్రతినిధి, ఆగస్టు 13:** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో ఆగస్టు 14వ తారీఖున, ఉదయం 10 గంటలకు కూకట్పల్లి జే ఎన్ టి యూ నుండి మొదలై కూకట్పల్లి హుడా ట్రక్ పార్క్ వరకు మార్చ్ ఫర్ ది నేషన్ రంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు బుధవారం మీడియా సమావేశంలో కాంతారావు గారు తెలిపారు, దేశం కోసం.. దేశ ఐక్యతను చాటేందుకు ఈ తిరంగా ర్యాలీ దోహదపడుతుందని.. మన దేశంలో ఉంటూ మన దేశాన్నే విచ్ఛిన్నం చేసేందుకు యత్నిస్తున్న అక్రమ వలసదారుల గుండెల్లో గుబులు పుట్టించేలా భారతీయులమైన మనమంతా ఒక్కటేనని చాటి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. మార్చ్ ఫర్ ది నేషన్ తిరంగా ర్యాలీలో ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ ర్యాలీలో, ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ లు పాల్గొంటారని ఈ సందర్భంగా కాంతారావు గారు తెలిపారు

# డ్రగ్ రహిత సమాజం లక్ష్యం





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 13:(నవభూమి ప్రతినిధి)** మున్సిపల్ ఆఫీస్ కౌన్సిల్ హాల్ నందు మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ మారకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించినారు ఈ కార్యక్రమంలో గండి మైసమ్మ తాసిల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్ , జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏ సి పి , సిఐ దుండిగల్ పోలీస్ స్టేషన్ సిఐ దొమ్మర పోచంపల్లి అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ మున్సిపల్ వార్డ్ ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# రవి కుమార్ దంపతుల 33వ వివాహ వార్షికోత్సవ వేడుకలు



**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 13:** రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురంధర్‌రెడ్డి మిత్రుడు రవికుమార్, లక్ష్మి దంపతుల 33వ వివాహ వార్షికోత్సవం బుధవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పురంధర్‌రెడ్డి సమక్షంలో రవికుమార్ కేక్ కట్ చేయగా, ఆయన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. నిండా నూరేళ్లు అష్టైశ్వర్యాలు, ఆరోగ్యంతో సుఖసంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు వెంకట్రాజు, జి. ప్రసాద్, తాండవ కృష్ణ, హనుమంతు చౌదరి, కుమార్, నాగేశ్వరరావు, సూర్యనారాయణ, మోహన్‌రావు, లక్ష్మణ్, ప్రదీప్, రమేష్, వేణు, సురేష్ తదితరులు పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు.

# మాజీ సిఎం వైఎస్ జగన్‌ను కలిసిన కుత్బుల్లాపూర్ వైఎస్సార్ సిపి నాయకులు గోపాల్



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 13:(నవభూమి ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్. మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని. ఏపీ అధికార ప్రతినిధి. ఆరే శ్యామల. ఆదేశాల మేరకు. తాడేపల్లి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో. కలసిన సాతాల గోపాల్ . కుత్బుల్లాపూర్ నియోజక వర్గం. వైయస్సార్సీపి నాయకులు. తెలంగాణ రాష్ట్రంలో వైఎస్ఆర్ పార్టీని. ప్రారంభించాలని జగనన్న అభిమానిగా తెలియజేయడం జరిగింది. సానుకూలంగాస్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. పోతిరెడ్డి. రామ్ భూపాల్ రెడ్డి పాల్గొనడం జరిగింది

# గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్ సూచనలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 13 :** ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో మోడరేట్ వర్షాలు కురుస్తున్నాయి.సాయంత్రం నుండి అధిక వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. నగర ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు నగరంలో వర్షాల నేపథ్యంలో హై అలెర్ట్ గా ఉన్నాం . ఉద్యోగులు, సెలవులు రద్దు చేసాం. ఉన్నత అధికారులను హెడ్ క్వార్టర్ లో ఉండాలని ఆదేశించాం రిలీఫ్ కార్యకలాపాలను డిప్యూటీ కమిషనర్, స్థానిక తహసీల్దార్ లు చూసుకుంటున్నారు. జీహెచ్ఎంసీ కి అప్లికేషన్ , కంట్రోల్ రూమ్, మీడియం ద్వారా వచ్చే ప్రజా ఫిర్యాదుల పై సత్వరమే స్పందిస్తున్నాం మ్యాన్ హోల్ లను ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవొద్దు. మ్యాన్ హోల్ పై ఏమైనా ఫిర్యాదులు ఉంటే కంట్రోల్ రూమ్ కు విభాగాల అధికారులు , ప్రజలు తెలియజేయాలి ట్రాఫిక్ చోకింగ్ పాయింట్ లపై ప్రత్యేక ఫోకస్ పెట్టాం. ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీస్, హైడ్రా తో సమన్వయం చేసుకుంటున్నాం.

# భక్తి-దేశభక్తి సమ్మేళనం

## ■ దిల్‌సుఖ్‌నగర్ లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్ బ్రాంచిలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి, హర్ ఘర్ తిరంగా వేడుకలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 13 :** లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు ఆధ్యాత్మిక శోభతో, దేశభక్తి పూర్వకంగా నిర్వహించారు. లోటస్ క్యాంపస్ మొత్తం అందమైన కృష్ణచిత్రాలు, వృందావన దృశ్యాలు, వందేమాతరంతో కూడిన ఆర్ట్ మాస్టర్‌పీస్‌తో ఆకట్టుకుంది. వేడుకలు విద్యా రత్న లయన్ డాక్టర్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి (గ్రీన్ అంబాసిడర్, సలహాదారు, రాష్ట్ర సలహాదారు, నేషనల్ ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సలహాదారు లోటస్ లాప్ చైర్మన్) సత్కారముతో దీపప్రజ్వలన, పూజలతో ప్రారంభమయ్యాయి. ఆయనతో పాటు జూనియర్ డైరెక్టర్ శ్రీ కోమటి రెడ్డి అభిషేక్ రెడ్డి , ప్రత్యేక అతిథి ముంబై వ్యాపారవేత్త నిఖిల్ దేశాయ్ పాల్గొన్నారు. చిన్నారుల కృష్ణ-రాధల వేషధారణ, సాంప్రదాయ నృత్యాలు అందరినీ అలరించాయి. తరగతి విద్యార్థులు ప్రదర్శించిన దశావతారాలు (మత్స్య, కూర్మ, వరాహ, నరసింహ, వామన, పర్శురామ్, రామ, బాలరామ, కృష్ణ, కల్కి) ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతి అవతార ప్రాముఖ్యతను విద్యార్థులు వివరించగా, తల్లిదండ్రులు, అతిథులు దశావతారాలపై పూజలు నిర్వహించారు.

అన్ని పాల్గొన్న విద్యార్థులకు అప్రీసియేషన్ సర్టిఫికెట్లు అందజేయగా, సాంప్రదాయ దహీ హండి కార్యక్రమం టీమ్‌వర్క్, ఆనందం, స్నేహబంధాన్ని పెంపొందించింది. ఈ సందర్భంగా డా. గోపాల్ రెడ్డి తల్లిదండ్రులకు పిలుపునిస్తూ, రోజుకు కనీసం2 గంటలు పిల్లలతో గడిపి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలన్నారు.

సమగ్ర అభివృద్ధి, భవిష్యత్తులో యంత్రప్రెన్యూర్లుగా ఎదగటానికి మార్గనిర్దేశం చేయాలని, నీరు-మట్టి సంరక్షణ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడంలో 3 నియమాలు ు పాటించాలని సూచించారు. వేడుకలలో భాగంగా, ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని కొనసాగిస్తూ జాతీయ పతాకాన్ని డా. గోపాల్ రెడ్డి , శ్రీ నిఖిల్ దేశాయ్ ఎగురవేశారు. దేశభక్తిని పెంపొందించడం, జాతీయ గౌరవాన్ని కాపాడుకోవడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఉప ప్రధానాచార్యులు తల్లిదండ్రులు, మేనేజ్‌మెంట్, విద్యార్థులకు ధన్యవాదాలు తెలుపుతూ వేడుకలను ముగించారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి - ప్రీ-ఇండిపెండెన్స్ డే వేడుకలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 13 :** ఆగస్టు 2025 హైదరాబాద్ శ్రీకృష్ణ జన్మాష్టమి - ప్రీ-ఇండిపెండెన్స్ డే వేడుకలు లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌లో ఘనంగా లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రీ-ఇండిపెండెన్స్ డే వేడుకలు దేశభక్తి ఉత్సాహం, సాంస్కృతిక వైభవం మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు ప్రముఖ వ్యాపారవే

















